


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



RN TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

**కావలెను**

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :119 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం 24 ఫిబ్రవరి 2026


## కల్తీ పాల ఘటనపై

# జగన్ ఫైర్

## ప్రభుత్వ వైఫల్యమే కారణం..

రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు.

2



## తిరుమల లడ్డూ వివాదం..

## ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో

# భారీ ఊరట



- ఏకసభ్య కమిషన్ ఏర్పాటును సవాలు చేసిన సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్ కొట్టివేత
- కమిటీ విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసిన సుప్రీం ధర్మాసనం
- సిట్, కమిటీ దర్యాప్తులు వేర్వేరని, ఒకదానిపై ఒకటి ప్రభావం చూపవని వెల్లడి
- రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్ కమిటీ నివేదికకు మార్గం సుగమం

2



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం ఆరోపణలకు సంబంధించిన వివాదంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ విచారణను కొనసాగించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కమిషన్ నియామకాన్ని సవాలు చేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇవాళ కీలక తీర్పు వెలువరించింది.
ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తిరుమల నెయ్యి వ్యవహారంపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ దర్యాప్తు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా మరో కమిటీని ఎలా ఏర్పాటు చేస్తుందని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశారు.

# బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేదు

- కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయన్న నిర్మలా సీతారామన్
- బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదన్న నిర్మలా సీతారామన్
- పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని విజ్ఞప్తి

2



## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై

## సీఎం చంద్రబాబు

# సీరియస్

- రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఈ ఘటనలో నలుగురు మృతి, 13 మందికి పైగా అస్వస్థత
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- ల్యాబ్ రిపోర్టుల తర్వాత నిందితులపై కఠిన చర్యలని స్పష్టం




2

రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి నలుగురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు

# స్టాలిన్‌కు, నాకు మధ్యనే ప్రత్యక్ష పోరు: విజయ్

జల్లికట్టు ఎద్దులా తమిళనాడు రాజకీయం..

తమిళనాడు రాజకీయాలను జల్లికట్టు ఎద్దుతో పోల్చిన దళపతి
నెలవారీ కరెంట్ బిల్లుల హామీపై డీఎంకే ప్రభుత్వాన్ని నిలదీత
అవినీతిపై పోరాడుతున్నందుకే అందరూ తనను వ్యతిరేకిస్తున్నారన్న విజయ్



2

ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు విజయ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఢిల్లీ రాజకీయాలకు సంబంధించినవి కావని, రాష్ట్రంలోని అవినీతి, పాలనకు సంబంధించినవని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు విజయ్, స్టాలిన్‌ల మధ్య ప్రత్యక్ష పోరాటమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు

# ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా:

## -జగన్‌కు నారా లోకేశ్ కౌంటర్

-భారత్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు వెళితే ఆ మ్యాచ్ తప్పక చూస్తానన్న లోకేశ్
-అవసరమైతే జగన్‌కు కూడా టికెట్ కొనిస్తానని సెటైర్
-వైసీపీ హయాంలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు రూ.1000 కోట్ల లబ్ధి అని ఆరోపణ
-హెరిటేజ్‌కు ప్రభుత్వ లబ్ధి చేకూరలేదని స్పష్టీకరణ
-బడ్జెట్‌పై చర్చ కోరేవాళ్లు సభను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్న



2



2

# రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి,

## ఫ్రెష్ లుక్ తీసుకురావాలని దిశానిర్దేశం

- ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చూడాలని, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని సూచన
- టెక్నాలజీ ఆధారిత సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ

# స్టాలిన్ కు, నాకు మధ్యనే ప్రత్యక్ష పోరు: విజయ్

. ఇవాళ వెల్లూరు జిల్లా కొల్లమంగళంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో జరిగిన అంతర్గత సమావేశంలో ఆయన మాట్లాడారు."స్పష్టంగా చెప్పాలంటే ఈ ఎన్నికలు విజయ్, స్టాలిన్‌ల మధ్య యుద్ధం. ఇది తమిళనాడు ప్రజలకు, అవినీతికి మధ్య... ప్రజలకు, లంచగొండితనానికి మధ్య... ప్రజలకు, డీఎంకే ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న యుద్ధం" అని విజయ్ అన్నారు. ఓటు తమ హక్కు అని, దానిని ఎవరూ కొనలేరని ఆయన స్పష్టం చేశారు.తమిళనాడు రాజకీయ పరిస్థితిని వివరిస్తూ ఆయన ఓ జల్లికట్టు ఎద్దు కథను ఉదాహరణగా చెప్పారు. "ఆ కథలో ఎద్దు తమిళనాడు రాజకీయ పరిస్థితికి ప్రతీక. దానితో పోరాడే అబ్బాయి కేవలం నేను కాదు, మనమందరం. మార్పు కోసం ప్రజలు ఆకలితో ఉన్నప్పుడు వారికి పరిష్కారాలు కావాలి కానీ భయం కాదు" అని వివరించారు.నెలవారీ కరెంట్ బిల్లుల హామీ ఏమైందని విజయ్ డీఎంకే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శాంతిభద్రతలు, మహిళల భద్రత, కొండ గ్రామాల్లో బస్సు సౌకర్యాల కొరత, వైద్య సదుపాయాలు లేకపోవడం వంటి అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో అమ్మాయిలు, అబ్బాయిల భద్రతకు తొలి ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.రాజకీయాల్లోకి రాకముందు, వచ్చిన తర్వాత తమ ఆస్తుల వివరాలను నేతలు ప్రకటించాలని ఆయన సవాల్ విసిరారు. తనను 'స్నేహితుడు' అని స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ... "నేనే మీ స్నేహితుడినైతే వివాదాల్లోకి నా పేరు ఎందుకు లాగుతున్నారు?" అని ప్రశ్నించారు. అవినీతిని వ్యతిరేకిస్తున్నందుకే అందరూ తనను టార్గెట్ చేస్తున్నారని, ప్రతి పోలింగ్ బూత్ విజయం సాధించే బూత్‌గా మారాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి క్యూఆర్ కోడ్ పాసులు ఉన్న 4,900 మందిని మాత్రమే అనుమతించారు

# చిలకలడోన లో ప్రభుత్వ భూమి ఎస్సీ కాలనీలో అక్రమ ప్లాట్లను, అక్రమ గుడిసెలను తొలగించాలి

మంత్రాలయం 23:మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 164, 164ఏ, 164 బి, 164ఇ 1, 164సి, 164 డి1, మరియు 164 ఈ1ఏలో,165, 166 పూర్తి విస్తీర్ణం ఐదు, నాలుగు ఎకరములు మిగులు భూమి ఉందని కర్నూలు జిల్లా సబ్ కలెక్టర్ వినతి పత్రం నేపాల్, రత్నం, రంగన్న ఆనందు, గాబ్రియేలు రాజు, నాగరాజు, సాల్మను, ఆనందు, తేలన్న ,దేవారం, ప్రకాశం, సమర్పించారు, ప్రభుత్వ భూమిలో సుజానమ్మ వైఫ్ ఆఫ్% కర్రి గుంటప్ప, బుజ్జమ్మ వైఫ్ ఆఫ్%గుంటప్ప ఎరుకల శివమ్మ, వైఫ్ ఆఫ్ ఎరుకల నాగన్న , ఏరుకుల వెంకటేష్ సన్నాఫ్ నాగన్న, కృష్ణ ఎరుకల కృష్ణమూర్తి సన్నాఫ్ నాగన్న, ఎరుకల నాగేంద్రమ్మ మదర్ ఆఫ్ ఎరుకల శివమ్మ, తిక్కయ్య సన్నాఫ్ నారాయణ, అను వారు అక్రమ ప్లాట్లను ఆక్రమించుకొని గుడిసెలు వేసుకున్నారు. కావున వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని, అక్రమంగా ప్లాట్లు నిర్మించుకున్న ప్లాట్ ను విచారణ చేసి, స్థలము లేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని కోరుచున్నాము. కావున ఎక్కువగా ప్లాట్లు ఆక్రమించుకున్న వారి నుండి, ప్రభుత్వ ప్లాట్ ని స్వాధీనపరచుకొని, నిరుపేద ప్రజలకు మూడు సెంట్లు ప్లాట్ ఇచ్చి ఇల్లు కట్టించాలని, కోరుచున్నాము. మరియు ఎస్సీ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాదు,



మనోహర్, లాజరు ,స్వామి దాసు, కాలేబు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి

ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం పెంచడంతో పాటు, ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఉద్యోగుల పనితీరు ఆధారంగా వారికి వెయిటేజ్ ఇవ్వాలని, ఉత్తమ పనితీరు కనబరిచే వారిని గుర్తించి ప్రభుత్వం తరఫున అభినందన లేఖలు పంపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించే ఈ నూతన విధానాన్ని ప్రకటించారు.

క్షేత్రస్థాయిలో ప్రజల మన్ననలు పొందుతూ, అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పనితీరు సరిగా లేని వారిని గుర్తించి ప్రేరణ కల్పించడంతో పాటు, బాగా పనిచేస్తున్న వారిని ప్రశంసించడం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని ఉన్నతాధికారులు సైతం ఏకీభవించారు.

"ప్రతి నెలా ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను గుర్తించి, వారికి అభినందన లేఖలు పంపాలి. ఈ ప్రశంసలను వారి సర్వీస్ రికార్డులలో కూడా నమోదు చేయాలి. ఇది వారి కెరీర్‌కు దోహదపడుతుంది," అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగులను అభినందించడంలో ఒక కొత్త అధ్యాయమని, దీని ద్వారా పాలనలో మరింత సానుకూల మార్పు వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

ఆసుపత్రులు, దేవాలయాలపై ప్రత్యేక దృష్టి

వైద్యారోగ్యం, దేవదాయ శాఖల పనితీరుపై సమీక్షిస్తూ సీఎం పలు కీలక సూచనలు చేశారు. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను బాధ్యులను చేయండి. పారిశుద్ధ్యం, వైద్య పరికరాల నిర్వహణపై ఆసుపత్రుల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు పూర్తి బాధ్యత అప్పగించాలి. ఏ ఆస్పత్రిలోనూ వైద్యుల కొరత ఉండకూడదు. అవసరమైన చోట తక్షణం నియామకాలు చేపట్టేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోండి" అని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే, దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చూడాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు.

రెవెన్యూకు ఫ్రెష్ లుక్.. టెక్నాలజీతో అవగాహన

రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి. గతంతో పోల్చుకుంటే స్పష్టమైన మార్పు కనిపించాలి. ఈ శాఖకు ఒక ఫ్రెష్ లుక్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించాలి. రెవెన్యూ సేవలను పూర్తిగా ఆటోమేషన్ పరిధిలోకి తెస్తాం. ఎవరైనా అవినీతికి పాల్పడితే ఏసీబీని రంగంలోకి దించాల్సి వస్తుంది. సరిగా పనిచేయని తహసీల్దార్లను పక్కనపెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు" అని హెచ్చరించారు.

అదేవిధంగా, తాగునీటి సరఫరాలో నాణ్యతను కాపాడాలని, ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షించాలని ఆదేశించారు. ల్యాబ్‌లు అందుబాటులో లేని ప్రాంతాల్లో మొబైల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ఆడిట్ నిర్వహించి, నివారణ చర్యలు చేపట్టాలని రవాణా శాఖకు సూచించారు. ప్రభుత్వం టెక్నాలజీ సాయంతో అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు మీ-సేవ కేంద్రాలు, డ్వాక్రా సంఘాల ద్వారా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో రెవెన్యూ, వైద్యారోగ్యం, దేవదాయ, రవాణా, పట్టణాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా

టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరితే, ఆ మ్యాచ్ చూసేందుకు తాను తప్పనిసరిగా వెళ్తానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అవసరమైతే పులివెందుల ఎమ్మెల్యే (జగన్)కి కూడా తన డబ్బులతో టికెట్ కొనిస్తానని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గతంలో తాను శ్రీలంకలో క్రికెట్ మ్యాచ్ వీక్షించడంపై జగన్ చేసిన విమర్శలకు లోకేశ్ తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ లాబీల్లో సోమవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."క్రికెట్ మ్యాచ్ చూడటానికి స్టేడియంకు వెళ్లాలా అని జగన్ అంటున్నారు. టీమిండియా ఫైనల్‌కు వెళితే కచ్చితంగా వెళ్తాను. ఆయనకూ (జగన్‌కు) ఓ టికెట్ తీసుకుంటా" అని లోకేశ్ అన్నారు. తాను గతంలో సొంత డబ్బులతోనే మ్యాచ్ చూశానని మరోసారి స్పష్టం చేశారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వంపై, జగన్‌పై లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌కు చెందిన సాక్షి మీడియా, భారతి సిమెంట్స్ సంస్థలకు రూ.1000 కోట్ల మేర అడ్డగోలుగా లబ్ధి చేకూర్చారని లోకేశ్ ఆరోపించారు. అయితే, తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్‌కు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ప్రయోజనం కలగలేదని తేల్చిచెప్పారు. హెరిటేజ్ నెయ్యిపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ.. కిలో నెయ్యి మార్కెట్‌లో రూ.1,000కి పైగా ఉంటే, రూ.360కి ఎక్కడైనా దొరికితే అది కల్తీదేనని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే హెరిటేజ్‌పై సెబీకి ఫిర్యాదు చేశారని మండిపడ్డారు.బడ్జెట్‌పై చర్చ జరగాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ విమర్శించారు. నిజంగా చర్చపై చిత్తశుద్ధి ఉంటే, నాలుగు రోజుల పాటు సభా కార్యక్రమాలను ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు.

# తిరుమల లడ్డూ వివాదం.. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట

ఈ పిటిషన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సీఎం చంద్రబాబు, టీటీడీ, సీబీఐని ప్రతివాదులుగా చేర్చారు.స్వామి వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం.. ఒక దర్యాప్తు సంస్థ విచారణ మరో కమిటీపై ప్రభావం చూపదని స్పష్టం చేసింది. "రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ పరిపాలనాపరమైన లోపాలను గుర్తించేందుకు ఏర్పాటు చేయబడింది. ఇది సీబీఐ దర్యాప్తును ప్రభావితం చేస్తుందని మేము భావించడం లేదు. చట్ట ప్రకారం సిట్, ఏకసభ్య కమిటీ తమ తమ విధులను నిర్వర్తించవచ్చు" అని ధర్మాసనం పేర్కొంది. ఈ రెండు విచారణలు వేర్వేరని, ఒకదాని పరిధిలోకి మరొకటి రాదని (ఓవర్‌లాపింగ్ కాదని) తేల్చి చెప్పింది.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం నెయ్యి కొనుగోలు టెండర్లు, నిబంధనల సడలింపులో లోపాలు జరిగాయని సీబీఐ సిట్ తన నివేదికలో ప్రభుత్వానికి వెల్లడించింది. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా సూచించింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా ఎవరిపై, ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 45 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించింది.తాజాగా సుప్రీంకోర్టు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో దినేశ్‌కుమార్ కమిటీ తన విచారణను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది.

# రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి నలుగురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.రాజమండ్రిలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్, లాలాచెరువు ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మరణించగా, 13 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో (అనూరియా) బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పాలు సరఫరా చేసిన కోరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే విక్రేతను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అధికారులు ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 106 కుటుంబాలపై సర్వే చేపట్టారు. 75 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలతో పాటు, పాల శాంపిల్లను సేకరించి పరీక్షల కోసం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపారు. ఈ ల్యాబ్ నివేదికలు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్

బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు. మూత్రం రాకపోవడం (అనూరియా) లక్షణాలతో వీరు మృతి చెందగా, దీనికి కల్తీ పాలే కారణమని అనుమానిస్తున్నారు. ఆదివారం రాత్రి ఎస్. శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) మరణించారు. అంతకుముందు మరో ఇద్దరు చనిపోయారు.ఈ నెల 15 నుంచి సుమారు 14 మంది అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. బాధితులంతా ఒకే పాల వ్యాపారి వద్ద పాలు కొనుగోలు చేయడంతో కల్తీ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేదు

ప్రపంచంలోని ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయని, పసిడి ధరల అనూహ్య పెరుగుదలకు ఇదే కారణమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని అన్నారు. వాటిని ఆర్బీఐ ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని తెలిపారు.బంగారం దిగుమతులపై తాము ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని వెల్లడించారు. బ్యాంకులు తమ కోర్ వ్యాపారంపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, అందులో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని నిర్మలా సీతారామన్ కోరారు.అమెరికా టారిఫ్ అంశంపై కూడా ఆమె స్పందించారు. వివిధ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల ప్రభావం భారత్‌పై ఎలా ఉంటుందని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ అంశంపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు అవుతుందని అన్నారు.

# గంగవరం రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం - ఎంపీ పుట్ట మహేష్ కుమార్ చొరవ

కొయ్యలగూడెం

పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్స్ ప్రారంభోత్సవానికి హాజరైన సందర్భంగా ఎంపీ పుట్ట మహేష్ కుమార్ గంగవరం గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు.గత రెండు దశాబ్దాలుగా గంగవరం గ్రామస్తులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను మూడు పుంతల సెంటర్ వద్ద ఎంపీకి వివరించి, రోడ్డు పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎంపీ వెంటనే స్పందించి గంగవరం రోడ్డు అభివృద్ధికి రూ.92 లక్షల నిధులను తక్షణమే మంజూరు చేశారు.అలాగే, ఏప్రిల్ నెలలోనే రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గంగవరం రోడ్డుకు సంబంధించిన 1.3 కిలోమీటర్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంతో గ్రామస్తుల్లో ఆనందం వ్యక్తమైంది.ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపినందుకు గంగవరం గ్రామస్తులు ఎంపీ పుట్ట మహేష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ అయన పటానికి పాలాభిషేకం నిర్వహించారు



## పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందించిన : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుబ్బు మాదిగ

విజేత ముప్పాళ్ళ
పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం ముప్పాళ్ళ గ్రామం యస్సి కాలనీ లో 2018 లో అంగన్వాడి బిల్డింగ్ కు నిధులు మంజూరు అవటం జరిగింది బేస్మెంట్ వరకు వేసి ఆ నిర్మాణాన్ని ఆపివేయడం జరిగింది అప్పటినుండి అధికారుల ఆఫీస్ ల చుట్టూ తిరుగుతూ ఉండటం జరిగింది అందులో భాగంగా ఈరోజు పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ఐఏఎస్ ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించి సంబంధిత పల్నాడు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి వారిని మరియు పంచాయతీరాజ్ జిల్లా అధికారి వారిని పిలిపించి వెంటనే పునర్నిర్మాణం జరిపించాలని ఆర్డర్స్ వేయడం జరిగింది పాల్గొన్నవారు పల్నాడు జిల్లా అధ్యక్షులుగుండాల నగేష్ మాదిగ ,పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల జార్జి మాదిగ నరసరావుపేట మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు వేశపోగు తిమోతి మాదిగ, పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పలుకూరి రామారావు, మాదిగ పలువురు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# కలెక్టర్ ఆదేశాలు కూడా

# బేఖాతర్

## ఇదీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పని తీరు

విజేత విశాఖ బ్యూరో::ఒకప్పుడు రాజ్యాలను చక్రవర్తి పాలించేవారు,ఈ చక్రవర్తుల దగ్గర సామంతులు ఉండె వారు, సామంతులు దగ్గర జమిందారులు ఉండెవారు వీల్లంతా చక్రవర్తి అదుపాజ్ఞలో మెలిగెవారు,ప్రస్తుత కాలంలొ సామంతులు ఎవరంటె జిల్లా కలెక్టర్లు అటువంటి జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటించాల్సిన,తన అదుపాజ్ఞలొ ఉండాల్సిన క్రింది స్థాయి సిబ్బంది నేడు కలెక్టర్ ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తున్నారు, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారులు కలెక్టర్ ఆదేశాలను,హెచ్చరికలనుకూడా బేఖాతరు చేస్తూ పట్టించుకున్న పాపాన పోవటం లేదు,ప్రతీ సోమవారం కలెక్టరేట్ లొ ప్రజల సౌకర్యార్థం అమలు చేస్తున్న పిజెఆర్ఎస్ కార్యక్రమంలో చేస్తున్న టౌన్ ప్లానింగ్ కు సంబంధించిన అక్రమనిర్మాణాలపై ప్రజలు చేస్తున్న పిర్యాదులు ఆయా జోన్ ల వారీగా సంబందిత టౌన్ ప్లానింగ్ అధికారులకు




పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పంపుతారు,ఈ పిర్యాదులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు వీటిపై ధ్రుష్టి సారించకపోవడం ద్వారా పరోక్షంగా అక్రమ నిర్మాణదారుడికి కొమ్ము కాస్తున్నారు,పిర్యాదు గడువు పూర్తయినా చర్యలు మాత్రం శూన్యం,పిజేఆర్ఎస్ లొ పిర్యాదు చేసినా పట్టించుకోలేదు,అలాగె సంబంధిత జోన్ డిసిపి కి పిర్యాదు చేసినా పట్టించుకోకపోవడానికి కారణం ఏంటొ అంతు చిక్కడంలేదు, అటువంటపుడు ఈ పిజెఆర్ఎస్ కార్యక్రమాలెందుకు వీటి అమలుకై వందల సంఖ్యలో సిబ్బంది ఎందుకు అటూ పలువురు ప్రశ్నిస్తున్నారు,టౌన్ ప్లానింగ్ సిబ్బంది తమ విధులను నిర్వర్తించడం ద్వారా జివిఎంసి కి ఆదాయాన్ని సమకూర్చాల్సింది పోయి అక్రమార్కులకు తమ చర్యల ద్వారా కొమ్ము కాస్తున్నారు, ఇకనైనా ఇటువంటి అధికారులపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నేడు ఆంద్ర జలాశయం నుండి 50 క్యూసెక్కుల నీరు విడుదల

అక్షర విజేత మెంటాడ: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా విజయనగరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విజయనగరం మున్సిపాలిటీకి త్రాగునీటి సరఫరా కోసం చంపావతి చంపావతి నది ద్వారా నెలిమర్ల (3), రామతీర్ధలు (3) మరియు కుదిపి (3) వద్ద ఉన్న పంపు హౌసెస్ వద్ద నీటి మట్టం పెరుగుట కొరకు ఆంద్ర జలాశయం నుండి చంపావతి నదిలోకి 50 క్యూసెక్కుల నీటిని తేదీ ఈనెల24. నుండి 15 రోజులు అనగా తేదీ 10 వ తేదీ వరకు విడుదల చేయడం జరుగుతుందినీ చంపావతి నది తీర మండలాలు, గ్రాములు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్ర జలాశయం అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు

## నేరాల నియంత్రణ నేరలపై ప్రజల్లో సరియైన అవగాహన కల్పించడంలో మహిళా పోలీస్ కీలక పాత్ర పోషించాలి. -డిఎస్పి అభిషేక్.



విజేత అరకులోయ..
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులయ్య మండల కేంద్రంలోని స్థానిక అక్షయ ఇన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం పాడేరు డిఎస్పి ఆర్. అభిషేక్, అరకు వేలి. డుంబ్రిగూడ, అనంతగిరి మండలంలోని మహిళా పోలీసుల తో సమావేశము నిర్వహించినారు. ఈ యొక్క కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ మరియు నేరాలపై ప్రజలలో సరైన అవగాహన కల్పించడం లో మహిళా పోలీసుల కీలక పాత్ర పోషించాలని వారు అన్నారు,మహిళా పోలీసులు గ్రామంలో ఎక్కువగా ఉంటూ ప్రజల యొక్క సమస్యల్ని పోలీస్ స్టేషన్స్ దృష్టికి తీసుకురావాలని. గ్రామాల్లో నాటు సారా, గంజాయి వంటి సాగు మరియు వినియోగం విషయములు ప్రజలకి సరైన అవగాహన కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అరకు సీఐ ఎల్ హిమగిరి, ఎస్ఐ జి గోపాల్ రావు పాల్గొన్నారు



## ప్రభువు ఆశీస్సులు ప్రజలందరి మీద ఉంటాయి.- ప్రత్తిపాటి.

**- ఎర్రకొండ రహదారి మాత ఉత్సవాలలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.**



విజేత ఎడ్లపాడు ,ఎర్రకొండ
యడ్లపాడు మండలం ఎర్రకొండ మీద జరుగుతున్న రహదారి మాత పుణ్యక్షేత్రం ఉత్సవాలలో శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని బ్రదర్ సుభాష్ చంద్రబోస్ ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్తిపాటి క్రైస్తవ సమాజాన్ని ఉద్దేశించి తన సందేశం వినిపించారు. కూటమి ప్రభుత్వం ఉన్నత కాలం రహదారి మాత పుణ్యక్షేత్రంకు సంబంధించి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించటం జరుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. బ్రదర్ సుభాష్ చంద్రబోస్ తన సందేశంతో ప్రభువు ఆశీస్సులు అందించి మీ అందరి జీవితాలలో ఆరోగ్య, సుఖ సంతోషాలతో శాంతిని నింపడానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. బిషప్ భాగ్యయ్య గారి నేతృత్వంలో జరుగుతున్న రహదారి మాత ఉత్సవాలలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందని ప్రత్తిపాటి తెలిపారు.

## పారిశుద్ధం రైతులు డిప్యూటీ ఎంపీటీవో గోపూర్



రామసంద్రం 23 విజేత మండల కేంద్రంలోని బోయ వీధి నందు సోమవారం డిప్యూటీ ఎంపీడీవో గోపూర్ పారిశుద్ధంపై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధము త్రాగినీటిపై మీకే మీకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎప్పటికప్పుడు తమ పంచాయతీ కార్యదర్శులు తెలియజేసింది పంచాయతీ కార్యదర్శి మునిసాం నాయక్ మాట్లాడుతూ మీకు ఇలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని తక్షణమే పరిష్కరిస్తానని అని తెలియజేశారు

## శాప్ చైర్మన్ రవి నాయుడు అధ్యక్షతన 87వ శాప్ బోర్డు మీటింగ్

విజేత పోలవరం
విజయవాడ షాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవి నాయుడు అధ్యక్షతన 87వ శాప్ బోర్డు సమావేశం నిర్వహించబడింది. రాష్ట్రంలో క్రీడల సమగ్ర అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమం మరియు క్రీడా మౌలిక సదుపాయాల బలోపేతానికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలకు బోర్డు ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, బోర్డు ఆమోదించిన ఈ నిర్ణయాలు రాష్ట్ర క్రీడా రంగానికి నూతన దిశానిర్దేశం చేయడంతో పాటు క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, అవకాశాలు మరియు సదుపాయాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో శాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ భరణి, బోర్డు సభ్యులు రమణ రావు, రజనీ, జగదేశ్వరి, పేరం రవీంద్ర , పీబీఎన్ బుచ్చి రాజు , సంతోష్ , బొమ్మినేని శివ మరియు శాప్ ఏవో రామవత్ వెంకట రమణ నాయక్ పాల్గొన్నారు.



## కుప్పాల సుబ్బారావును పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .



విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుప్పాల సుబ్బారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, పట్టణంలోని, కొండ్రుపాడు, 38వ వార్డ్ లో గల వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

## నూతన జంట లీల గిరీష్ కృష్ణ కుమార్ - వసుధ ను ఆశీర్వాదించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని, ప్రత్తిపాటి గార్డెన్స్ నందు జరుగుచున్న శనగపల్లి వెంకట మురళీకృష్ణ కుమారుని రిసెప్షన్ వేడుకకు హాజరై, ఆ నూతన జంట లీల గిరీష్ కృష్ణ కుమార్ - వసుధ ను ఆశీర్వాదించి, వారికి శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వీరితోపాటు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
ఏలూరు టైమ్స్ దినపత్రిక సంబంధించిన నూతన క్యాలెండర్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ సోమవారం ఆవిష్కరించారు. కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కింజరపు ఎర్రం నాయుడు జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ ఐలాండ్ వద్ద ఉన్న ఎర్రం నాయుడు విగ్రహానికి టిడిపి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



సభలో క్యాలెండర్ ఆవిష్కరించిన శ్రీధర్ మాట్లాడుతూ సమాజానికి పత్రికలు అద్దం లాంటి వని సమాజంలో జరిగే మంచి, చెడులను ఎత్తిచూపి ప్రజలను నాయకులను సరైన రీతిలో నడిపించే వారధి పత్రికలు అన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి తాము ఇప్పుడు ముందు ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో ఏలూరు టైమ్స్ రిపోర్టర్ సుందర నీడి లక్ష్మయ్య, పెద్ద తాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం, టిడిపి నాయకులు పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, కృష్ణవేణి, కిలపర్తి వెంకట్రావు,మాజీ కౌన్సిలర్ సుభద్ర, రామ్ లక్ష్మణులు, చిర్ర ఆశీర్వాదం పాల్గొన్నారు.


## నూతన వధూవరులు రాఘవేంద్ర స్వామి - విజయలక్ష్మి భవాని లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ..



విజేత చీమకుర్తిచిలకలూరిపేట ఆర్యవైశ్య ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రంధి శ్రీనివాసరావు కుమారుని వివాహం ప్రకాశం జిల్లా చీమకుర్తి లో నిన్న జరుగగా ఈరోజు రిసెప్షన్ వేడుక పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు రాఘవేంద్ర స్వామి - విజయలక్ష్మి భవాని లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజేటి నరేంద్రబాబు గట్ట హేమ, కూనల వెంకట సత్యనారాయణ శిఖాకొల్లి కిషోర్ కెవిఎస్ కృష్ణుడు సయ్యద్ అబ్దుల్లా , హిదాయితుల్లా , ఆరాధ్యుల రామకృష్ణ గట్టా రమేష్ , పేర్ల శరత్ చంద్ , జల్లెడ గణేష్ తదితరులు ఉన్నారు

## ఇంటర్ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలి

**-శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**



విజేత పోలవరం
ఈరోజు నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష లు రాయాలని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి, సమయాన్ని సరిగ్గా కేటాయించుకుంటూ సమాధానాలు వ్రాయలని సూచించారు. కష్టపడి చదువుతు విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఈ పరీక్షలు మీ భవిష్యత్తుకు బలమైన పునాది కావాలని ఆకాంక్షిం చారు.మీ కష్టమే మీ గెలుపుకు మార్గమని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు.

# రెండు జాతీయ రహదారులకు మధ్యలో గ్రేటెడ్ కమ్యూనిటీ పేరిట అపార్ట్మెంట్ల నిర్మాణం

## అన్ని హంగులు, సకల వసతుల కల్పన!-మేనేజింగ్ పార్టనర్ తిరుమలశెట్టి కొండలరావు

విజేత–మంగళగిరి
ఎన్నారై వైద్యశాల వెనుక పడమర బైపాస్ కు 100 మీటర్ల దూరంలో, 16 వ నెంబర్ జాతీయ రహదారికి కిలో మీటర్ దూరంలో ఆర్యవర్త డెవలపర్స్ తరఫున పేరిట 8 అంతస్తుల అపార్ట్మెంట్ ను నిర్మిస్తున్నట్లు మేనేజింగ్ పార్టనర్ తిరుమలశెట్టి కొండలరావు తెలిపారు.. ఇప్పటికే రెండు ఫ్లోర్ల నిర్మాణం పూర్తయిందని అన్నారు. సోమవారం ఉదయం ఎన్నారై వైద్యశాల వెనుక ఆర్యవర్త డెవలపర్స్ తరఫున నిర్మాణం జరుగుతున్న గెట్ వే కమ్యూనిటీ అపార్ట్మెంట్స్ వద్ద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ప్రాజెక్ట్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ, 1.5 ఎకరాల విస్తీర్ణంలో 8 ఫ్లోర్లలో 162 గృహాలను నిర్మించనున్నట్లు చెప్పారు. ఇందులో డబల్, త్రిబుల్, నాలుగు బెడ్ రూమ్ సదుపాయం కలిగిన గృహాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 3వ అంతస్తు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి ప్రాజెక్ట్ పూర్తవుతుందని వివరించారు. రీడింగ్ లైబ్రరీ, కిడ్స్ ప్లే ఏరియా, స్విమ్మింగ్ పూల్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. సామాన్యులకు అందుబాటు ధరలో, లగ్జరీ లైఫ్ స్టైల్ అందించేలా ప్రాజెక్ట్ ను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.అందరికీ అందుబాటులో ఉండేలా అపార్ట్మెంట్ ను అన్ని హంగులతో, సకల వసతులతో కాలుష్య రహిత వాతావరణం లో, తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు.స్విమ్మింగ్ పూల్, కిడ్స్ ప్లే ఏరియా, సూపర్ మార్కెట్, జిమ్, మినీ ఇండోర్ స్టేడియం వంటి సదుపాయాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అపార్ట్మెంట్ ప్రక్కన ఎకరం విస్తీర్ణంలో 30 లక్షల రూపాయలు వ్యయంతో ఓ పార్కును నిర్మించబోతున్నట్లు పేర్కొన్నారు. అపార్ట్మెంట్ కు రెండు కిలోమీటర్ల సమీపంలో క్రికెట్ స్టేడియం ఉందని, ఐదు కిలోమీటర్ల దూరంలో ఎయిమ్స్ వైద్యశాల ఐదు కిలోమీటర్ల దూరంలో అమరావతి రాజధాని, కిలోమీటర్ దూరంలో 16 వ నెంబర్ జాతీయ రహదారి అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.






ఈ కార్యక్రమంలో ఆర్యభర్త డెవలపర్స్ హౌసింగ్ డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ మేనేజర్ రాం తులసి తదితరులు పాల్గొన్నారు




# దేవుని పరిశుద్ధ మందిరంలో జాకోబ్ జాన్ వర్ధంతి వేడుకలు

విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు,పాస్టర్ దివంగత రెవరెండ్ సరేళ్ళ జాకోబ్ జాన్ 17వ వర్ధంతి వేడుకలను కుమారులు ఎలైజా,ఎలీషా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ దివంగత జాకోబ్ జాన్ చేసిన సేవలు మరువలేనివని, ఏజెన్సీ పరిసర ప్రాంతాలలో దేవుని పరిశుద్ధ మందిరాలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని కొనియాడారు. అనంతరం ఎలైజా,ఎలీషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన తండ్రి జాకోబ్ జాన్ వర్ధంతి వేడుకలను దేవుని పరిశుద్ధ మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు ఏర్పాటు చేసి, సంఘ సభ్యులకు విందును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరాడ ప్రసాద్,బూర్లు సత్తిబాబు,ఫెలోషిప్ జిల్లా నాయకులు పి ప్రవీణ్ పాల్,కే మణికుమార్,వి.ఫిలిప్,మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ గౌరవ అధ్యక్షులు జీ.జే విల్సన్ బాబు,అధ్యక్షుడు పాల్ ప్రసాద్, సెక్రటరీ ఏబీవీ ప్రసాద్,పి నెల్సన్ బాబు,బి కుమార్ పాల్, కుటుంబ సభ్యులు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## శాసన సభలో గలమెత్తిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపిన నిర్మాణ కార్మిక నేత దువ్వా శ్రీను

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న 42 వేల క్లయిములను సత్వరం పరిష్కరించి న్యాయం చేయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శాసన సభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం శాసనసభ సమావేశాలలో మరణించిన కార్మికులు మరియు ఇతర సమస్యలున్న కార్మికుల కుటుంబాల క్లయిముల గురించి ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రస్తావించారు. అనేకమంది మరణించిన కార్మికుల కుటుంబాలు క్లయముల పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. భవన నిర్మాణ సెస్ ఒక శాతం చొప్పున సంబంధిత సంస్థలో జమ అవుతుందని, సుమారు 1200 కోట్ల రూపాయలు సస్ నిల్వ ఉందన్నారు. గతంలో కూడా కార్మికుల అపరిష్కృత క్లెయిమ్ ల గురించి శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన సంగతి ఆయన గుర్తు చేశారు. సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించి కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు**

భవన నిర్మాణ మరియు ఇతర కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం శాసనసభ లో ప్రస్తావించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను కృతజ్ఞతలు తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మరణించిన కార్మికుల కుటుంబాల క్లెయిమ్ లు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. తమకు అన్ని విధాల సహకారం అందిస్తున్నారని కొనియాడారు. మేడం జేమ్స్. మంగిన శ్రీను. నక్క నాని. తోటసాని హనుమంతు. గుండుమొగుల ఏసు. గట్టిం అబ్బు. విజయ్. సురేష్ ఉన్నారు.



# ఎస్టీ సబ్ ప్లాన్ డిమాండ్స్‌పై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

విజేత జీలుగుమిల్లి
సోమవారం అసెంబ్లీ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులపై మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్టీలకు సంబంధించి మొత్తం రూ.24,908 కోట్ల భారీ నిధులు కేటాయించినందుకు గిరిజనుల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గత ఆర్థిక సంవత్సరమైన 202526లో ఎస్టీల అభివృద్ధి కోసం రూ.8,158 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది ఎస్టీ కాంపోనెంట్ కింద రూ.9,190 కోట్లు కేటాయించడం ద్వారా సుమారు రూ.1,031 కోట్లు అదనంగా పెంచినట్లు తెలిపారు. ఇది గిరిజన సంక్షేమంపై కూటమి ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నదని పేర్కొన్నారు.

గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాల పేరుతో గిరిజనులను మోసం చేశారని, 16 సంక్షేమ పథకాలు నిలిపివేసి గిరిజనులకు అన్యాయం చేశారని విమర్శించారు. జీవో నం. 03పై రివ్యూ పిటిషన్లు కూడా వేయకుండా నిర్లక్ష్యం చేశారని, గిరిజనులకు చెందిన సుమారు 3.50 లక్షల ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల భూ రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. గాలికి వదిలేసిన గిరిజన కుటుంబాలకు ఎన్డీఏ ప్రభుత్వం న్యాయం చేస్తోందని అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



అలాగే పల్నాడు జిల్లాలోని గొల్లపల్లి మండలంలో సుమారు 30 వేల ఎస్టీ ప్రజలు నివసిస్తున్నారని, అక్కడ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు కాలేజీలు ఏర్పాటు చేస్తే గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యలో మంచి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

గిరిజనుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.

# పి 4-పథకంలో నిర్బంధంగా ఎన్రోల్ చేయించడం సరికాదు.

విజేత అరకులోయ..
సమాజంలో ఉన్న 10 శాతం ధనవంతులు, అట్టడుగున ఉన్న 20 శాతం పేదలను బంగారు కుటుంబాలుగా మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పి 4 పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్ అనే పథకం ప్రవేశ పెట్టింది. 2029 కల్లా ఈ రాష్ట్రంలోని పేదలను ధనవంతులుగా చేసి తిరిగి వారిని మార్గదర్శకులుగా మిగిలిన పేదలను ధనవంతులుగా మార్చాలనేదే ప్రభుత్వ లక్ష్యం. ఉద్యోగ ఉపాధ్యాయ మరెవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లాలో అధికారులు ప్రభుత్వ పాఠశాలలలో వెళ్లి ఉపాధ్యాయ సిబ్బంది అందరిని పి4 పథకంలో నిర్బంధంగా నమోదు చేయిస్తున్నారు. వారి ఆధార్ కార్డులు, తద్వారా ఓటీపిల ద్వారా బలవంతంగా ఎన్రోల్ చేయిస్తున్నారు. ఉపాధ్యాయుల సందేహాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. పి 4 అనేది పూర్తిగా స్వచ్ఛందం. కానీ సదరు అధికారులు నిర్బంధంగా నమోదు చేయిస్తున్నారు మైదాన ప్రాంతంలో సైతం పి4 పథకం నమోదు అంతంత మాత్రమే అయినా నిజాన్ని కప్పిపుచ్చి అక్కడ మహా అద్భుతంగా ఉంది అంటూ ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులను మభ్యపెడుతున్నారు. ఈ విధంగా నమోదు చేయించడం సరైనది కాదు. :ఎవరైనా ఈ పథకంలో స్వచ్ఛందంగా చేరితే అభ్యంతరం లేదు. కానీ ఇలా బలవంతంగా భయపెట్టి నమోదు చేయించడం అభ్యంతరకరం. ఇది సరైన పద్ధతి కాదని బలవంతంగా పి4 నమోదు కార్యక్రమాన్ని ఆపాలని అల్లూరి సీతారామరాజు జిల్లా యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ యుటీఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే రఘునాథ్ మరియు వీ మహేశ్వరరావులు డిమాండ్ చేస్తున్నారు.



# వివాదంలో "వినాయకుడు"

## గుడి నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు -విఘ్నాధిపతికే విఘ్నాలా -ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం పట్టణంలో ఆధ్యాత్మికత వర్సెస్ అధికారిక నిబంధనల మధ్య సాగుతున్న పోరు ఉద్రిక్తతకు దారితీసింది. కొండయ్య చెరువు చెంత నిర్మాణ దశలో ఉన్న వినాయక ఆలయాన్ని మున్సిపల్, పోలీసు అధికారులు అడ్డుకోవడంతో మొదలైన ఈ వివాదం, భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచే స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా పవిత్రం గా భావించే వినాయక విగ్రహాన్ని మున్సిపల్ పారిశుధ్య (చెత్త) వాహనంలో తరలించడం స్థానికంగా పెను దుమారం రేపుతోంది. అధికారుల తీరును నిరసిస్తూ నాలుగు వార్డులకు చెందిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు సంఘటనా స్థలంలో భారీ ఆందోళనకు దిగారు. విగ్రహాన్ని అగౌరవపరుస్తున్న దృశ్యాలను



సెల్‌ఫోన్లలో చిత్రీకరిస్తున్న భక్తుల నుండి పోలీసులు బలవంతంగా ఫోన్లు లాక్కోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో ఎన్నో ప్రభుత్వ స్థలాలు, కాలువ గట్లపై ఇతర ప్రార్థనా మందిరాలు ఉండగా, కేవలం ఈ ఆలయానికే నిబంధనల అడ్డు ఎందుకని భక్తులు అధికారులను నిలదీస్తున్నారు. గతంలో మద్యం, అసాంఘిక కార్యకలాపాలకు




నిలయంగా ఉన్న ఈ ప్రాంతాన్ని దేవాలయ నిర్మాణంతో పవిత్రంగా తీర్చిదిద్దేందుకు తాము ప్రయత్నిస్తుంటే, కొందరు అన్యమతస్తుల ప్రేరేపిత ముసుగులో అధికారులు కావాలని ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆలయ కమిటీ ధ్వజమెత్తింది.

ఈ పరిణామాలపై మున్సిపల్ పోలీసు అధికారులు వివరణ ఇస్తూ, సదరు నిర్మాణం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రభుత్వానికి చెందిన చెరువు గట్టుపై చేపట్టినందున చట్టపరంగా అడ్డుకున్నామని స్పష్టం చేశారు. చెరువుల పరిరక్షణ నిబంధనల మేరకు ఆక్రమణలను నిరోధించడం తమ బాధ్యత అని వివరించారు. శాంతిభద్రతల దృష్ట్యా అక్కడ గుమిగూడిన వారిని వారించామని, చట్టం అందరికీ సమానమేనని పేర్కొన్నారు. అయితే అధికారుల వివరణతో ఏకీభవించని భక్తులు, విగ్రహాన్ని అగౌరవపరిచిన సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అదే స్థలంలో ఆలయాన్ని నిర్మించి తీరుతామని ఘంటాపథంగా చెబుతూ, ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

# తుప్పు పట్టిన స్వచ్ఛ సంకల్పం' రిక్షాలు

## -నిర్లక్ష్యంతో శిథిలావస్థఢ ప్రభుత్వ సంకల్పానికి తూట్లు

## -లక్షలాది రూపాయల ప్రజాధనం నేలపాలు

విజేత దేవరపల్లి: తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో స్వచ్ఛ సంకల్పం కోసం ప్రభుత్వం సమకూర్చిన చెత్త రిక్షాలు వినియోగం లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోట్లాది రూపాయల ప్రజాధనంతో ప్రతి గ్రామపంచాయతీకి ఈ రిక్షాలను పంపిణీ చేశారు.అయితే వాస్తవ పరిస్థితి చూస్తే చెత్త



సేకరణ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాల ప్రాంగణాల్లో రిక్షాలు నిరుపయోగంగా పడి తుప్పు పట్టిపోతున్నాయి. ఒక్కో రిక్షా సుమారు రూ.40 వేల విలువ కలిగి ఉండగా, సరైన నిర్వహణ లేక ప్రభుత్వ లక్ష్యం నిర్వీర్యమవుతోంది. మండలంలోని అనేక పంచాయతీల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.కొన్ని గ్రామాల్లో బ్యాటరీ ఆధారిత చెత్త వాహనాలు కూడా అందజేసినప్పటికీ అవి



ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయో స్పష్టత లేకపోవడం గమనార్హం. సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కార్యక్రమం కాగితాలకే పరిమితమవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం గ్రామాల్లో పరిశుభ్రత పెంపొందించాలనే సంకల్పంతో చేపట్టిన కార్యక్రమాలు అమలు దశలో విఫలమవుతుండటంతో ప్రజాధనం వృథా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకొని రిక్షాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇకనైనా అధికారులు చొరవ చూపుతారా? ప్రభుత్వ సంకల్పానికి జీవం పోస్తారా? అన్నది వేచి చూడాల్సిందే

